క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పర్యటన

ఎటపాక: మండలంలో నేడు జరగనున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొననున్నారు. ఉదయం 10.30 గంటలకు లింగాలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని అసైన్డ్ భూముల అర్హులకు పట్టాల పంపిణీ చేయనున్నారు. అనంతరం లక్ష్మీపురం, లింగాలపల్లి, బూరుగువాయి తండ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొంటారు.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



గ్యాస్ స్టౌవ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కృష్ణారావు

గంగవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి అన్నారు. మర్రిపాలెం గ్రామ సచివాలయంలో 25 మంది అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఎంపీపీ కృష్ణారెడ్డి సోమవారం పంపిణీ చేశారు.

అర్హులందరికీ ఉపాధి పనులు



మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

చింతపల్లిరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ సిబ్బంది తో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ 100 రోజుల ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రతి జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం శతశాతం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో చేస్తున్న ఉపాధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు. జాబ్ కార్డులు లేనివారి వివరాలు కార్యలయానికి అందించాలన్నారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, ఏపీవోలు లక్ష్మీనారాయణ మూర్తి, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల బైక్ ర్యాలీ



అరకులోయలో బైక్ ర్యాలీ చేస్తున్న నాయకులు

అరకులోయ టౌన్: జగనన్న ప్రజా సాధికార బస్సు యాత్రకు మద్దతుగా మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు చిన్నారావు, భాస్కరరావు, అప్పలరాజు, విజయ్ కుమార్, స్వాతి, కొండ పాల్గొన్నారు.

నేడు దేముడువలసలో పల్లెకు పోదాం


దుంబ్రిగుడ: సొవ్వ పంచాయతీ దేముడువలసలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బాక ఈశ్వరి చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ శ్రేణులు పాల్గొవాలని కోరారు.

కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలపై అవగాహన

రంపచోడవరం: జిల్లా వైద్యాఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రలో భాగంగా వ్యాసెక్టమీపై సోమవారం రంపచోడవరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి ప్రకాశం మాట్లాడుతూ రంపచోడవరం, అడ్డతీగలలోని సీహెచ్‌సీల్లో కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు చెప్పా రు.

చింతూరు: మండల కేంద్రంలో తులసిపాక పీహెచ్‌సీ వైద్యాధికారి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం



మాట్లాడుతున్న పాస్టర్ కృష్ణారావు

పెదబయలు: మండల కేంద్రంలోని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ కార్మెల్ ప్రార్థన టీమ్ ఆధ్వర్యంలో క్రైస్తవ కూడికను నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ శెట్టి కృష్ణారావు మాట్లాడుతూక్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.

పేదల అభ్యున్నతికి, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా పథకం ఎంతో ఆదుకుంటుంది. స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణ సాయాన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణ సాగిస్తున్నారు. రుణాన్ని విడతల వారీగా అందించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఇప్పటికే మూడు వాయిదాల్లో చెల్లించింది. వైఎస్సార్ ఆసరా పథకం అక్క చెల్లెమ్మల కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న సాయం ఎంతగానో ఉపయోగపడుతుందని డ్వాక్రా సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అక్క చెల్లెమ్మలకు ఆర్థిక ఆసరా

- మూడు విడతల్లో చెల్లింపులు పూర్తి
- మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- ఆనందంలో గిరిజనం





పాడేరులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి, డ్వాక్రా సంఘ సభ్యులు(ఫైల్)

పాడేరు రూరల్ : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న నవరరత్నాల్లో ఒకటైన వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు ఎంతో ఆసరా నిలుస్తోంది. మహిళాలే మహారాణులనే నానుడిని నిజం చేస్తూ మహిళాల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం మహిళల కోసం ఆసరా పథకం ప్రవేశపెట్టింది. డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబెట్టడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తోంది. ఈ పథకం కింద 2019 ఏప్రిల్ వరకు బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా మాఫీ చేస్తోంది. ఇప్పటికే మూడు దశాల్లో డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసింది.

టీడీపీ హయాంలో మోసం

టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలకు తీరని అన్యాయం జరిగింది. 2014 ఎన్నికలకు ముందు డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. దీంతో మహిళలు రుణాలు చెల్లించలేదు.అనంతరం అధికారంలోకి వచ్చాక బాబు ఆ హామీ ఊసే ఎత్తలేదు. దీంతో చేసేది లేక మహిళలు చేసిన అప్పుకు వడ్డీతో సహా చెల్లించాల్సిన దుస్థితి తలెత్తింది. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ ఆసరా ద్వారా రుణాలు అందించి ఆదుకుంటున్నారు.



డ్వాక్రా సంఘ సభ్యుల సమావేశం

రుణ సాయం

- పాడేరు పట్టణంలోని గుడివాడ వీధిలో 40 సంఘాలకు వైఎస్సార్ ఆసరా కింద మూడు విడతల్లో రూ.73,30,680లు మంజూరైంది.
- గొండెల పంచాయతీ లింగాపుట్టు గ్రామంలో ఏడు సంఘాలకు రూ.4,90,419లు మంజూరైంది.
- గుడివాడ-2లో 16 సంఘాలకు రూ. 28,94,754లు మూడు విడతలుగా అందజేశారు.
- లోచలిపుట్టులో 15 సంఘాలకు రూ.20,00,000లు అందజేశారు.

మండలం : పాడేరు

పంచాయతీలు 26	జనాభా 58,983 మంది
గ్రామాలు 208	మొత్తం గ్రామైక్య సంఘాలు 1440
వీవోలు 56	ఆసరా పథకం పొందుతున్న లబ్ధిదారులు 619

ఇప్పటి వరకు మూడు విడతలుగా మంజూరైన సొమ్ము రూ. 2.67 కోట్లు

పథకం ప్రయోజనాలు

- వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నిరుపేద ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకు ఆర్థిక సహాయం అందిస్తోంది.
- మైనార్టీలకు చెందిన మహిళకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక రుణాలను ఇస్తోంది.
- డ్వాక్రా సంఘ సభ్యులకు రుణాన్ని అందిస్తోంది.
- ఈ పథకం ద్వారా పాడేరు మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో 208 గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న సుమారు 210 గ్రామైఖ్య సంఘాలకు చెందిన 6,533 మంది మహిళలకు ఆర్థిక ఆసరా కల్పించింది.
- మూడు విడతలుగా ఇప్పటి వరకు సుమారు రూ.2.67కోట్ల ఆర్థిక తోడ్పాటు అందింది.





డ్వాక్రా సంఘ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

అర్హత ఉన్న సంఘాలకు వైఎస్సార్ ఆసరా



అర్హత ఉన్న అన్ని గ్రామైక్య సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం వర్తింపజేస్తున్నాం. ఇప్పటికే మూడు విడతలుగా ఆసరా సొమ్మును అందింది. ఈ సొమ్ముతో మహిళలు ఆర్థిక ఆసరా పొందుతున్నారు. 4వ ఆసరా కోసం ఇప్పటికే చాలా గ్రామైఖ్య సంఘాలు దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించి ఎంతో పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం .గ్రామైఖ్య సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– టి.ఈశ్వర ఏపీఎం, వెలుగు, పాడేరు

ఇచ్చిన హామీని జగనన్న నెరవేర్చారు



గత టీడీపీ ప్రభుత్వం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని నమ్మించి నిలువునా వంచించింది. అయితే 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీను అధికారంలోకి వచ్చాక అమలు చేసి చూపించారు. ఆసరా పథకం ద్వారా గత ప్రభుత్వ హయాంలో అప్పులున్నా సంఘాలకు విడతల వారీగా సొమ్మును జమ చేస్తున్నారు. ఇప్పటికే నాకు మూడు విడతలుగా రూ.33,900 ఆసరా సొమ్ము అందింది. మాకు బ్యాంకుల్లో రుణాల బాధ తప్పింది. ఈ సొమ్ముతో కిరాణా దుకాణం పెట్టుకున్నాను. ఇప్పుడు మేము కుటుంబంతో సంతోషంగా ఉన్నాం.

– పసుపులేటి చిన్నమ్మలు, గుడివాడ, పాడేరు మండలం

జగనన్నకు రుణ పడి ఉంటాం



డ్వాక్రా సంఘాల అప్పులను దశల వారీగా మాఫీ చేస్తామని ఇచ్చిన హామీను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి చూపించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారు. నాకు మూడు విడతలుగా ఇప్పటి వరకు సుమారు రూ.50వేలు ఆసరా సొమ్ము అందింది. ఈ సొమ్ముతో గ్రామంలో కిరాణా దుకాణం పెట్టుకొని ఆర్థిక ఆసరా పొందుతున్నాను. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– సీహెచ్.అమ్మాజీ, డ్వాక్రా సంఘ సభ్యురాలు, పాడేరు

ఇంటింటా నవరత్నాల వెలుగులు



గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

కొయ్యూరు: రాష్ట్రంలో ప్రతీ గడపలోను సంక్షేమం కనిపిస్తోందని పాడేరు ఎమ్మెలే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. నవరత్నాలు అందరికీ అందాయన్నారు. శరభన్నపాలెం సచివాలయం పరిధిలో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో 250 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో ఇంటింటా నవరత్నాలు వెలుగులు విరాజిల్లుతున్నాయన్నారు. పారదర్శకంగా, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు పథకాలు అందుతున్నాయన్నారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. భూమి లేని పేదవాడు ఉండకూడదనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్న భూ శాశ్వత హక్కు పట్టాలు ఇస్తున్నారన్నారు.పోడు వ్యవసాయం చేసిన వారికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చారన్నారు. శరభన్నపాలెం గ్రామానికి చెందిన పాటి సాయికుమార్ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన వైఎస్సార్ బీమా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. సాయికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి ప్రభుత్వం వైఎస్సార్ బీమా సొమ్మును మంజూరు చేసింది. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, సర్పంచ్ కె.సత్యనారాయణ, ఎంపీటీసీ ఎల్.సోమాగాంధీ, వైస్ ఎంపీపీలు ఎ.నూకాలమ్మ, ఎ.వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు జె.బాబులు, కన్వీనర్ బి.సుధాకర్, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఎస్.సూరిబాబు, మహిళా విభాగ అధ్యక్షురాలు సావిత్రి, ఎంపీటీసీ సభ్యురాలు మల్లేశ్వరి, సోషల్ మీడియా కన్వీనర్ అచ్చిరాజు, నాయకులు సత్యనారాయణ, గజ్జయ్యదొర, తాతారావు,రామారావు శేఖర్, నరసింహం,అబ్దుల్, భీమరాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు



బాబుశాలలో గ్రామస్తులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

ముంచంగిపుట్టు: దేశంలోనే మెరుగైన పాలనను జగనన్న ప్రభుత్వం అందిస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు.మండలంలో గల బాబుశాల పంచాయితీలో గాదేలపుట్టు, మత్స్యపురం, బాబుశాల గ్రామాల్లో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో 570 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఆపాయ్యంగా పలకరించి, సమస్యలు, సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల ముంగిటకే పాలనను అందిస్తున్నారన్నారు. ప్రజల యోగక్షేమాలు, సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అర్హతే ప్రమాణికంగా పథకాలు అందిస్తున్నామన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, సర్పంచ్‌లు బంగారమ్మ, రమేష్, బాబూరావు, ఎంపీటీసీలు పార్వతమ్మ, గణపతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, నేతలు అప్పారావు, రాజేంద్రప్రసాద్, మత్స్యలింగం, రామ్మూర్తి, పితబాష్, సన్యాసిరావు, దాసు, పులిరాజు, ఉదయ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

కూనవరం: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా అనేక వైద్యసేవలు అందిస్తుందని, ఆ స్కీమ్ కిందికి వ్యాధులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌లు అన్నారు. బాధితులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. మండల కేంద్రంలో తాళ్లూరి నరేంద్రకుమార్ గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50వేల చెక్కును ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు బాధితునికి సోమవారం అందజేశారు.ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు డి.గంగాధర్, ఎ.వెంకట్రామారావు, ఎంపీటీసీ సభ్యురాలు అనంతలక్ష్మి, బాబు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పూర్ణానంధం, సొసైటీ అధ్యక్షుడు ఎస్.కొండలరావు, మహిళా ఉపాధ్యక్షురాలు సునీత పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

వీఆర్ పురం: రేఖపల్లి గ్రామానికి చెందిన కరుణాకర్ నిర్మల దంపతుల 14 ఏళ్ల బాబు ప్రసన్నరత్న ,అరుదైన చర్మవ్యాధి బారినపడ్డాడు. వైద్యం కోసం వారు ఎమ్మెల్యే ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబులను ఆశ్రయించారు. కాగా వారి చొరవతో బాలుడి వైద్యానికి ప్రభుత్వం రూ.2 లక్షలు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు.

అయ్యప్పస్వామి ఆలయ కాంప్లెక్స్ అభివృద్ధి కమిటీ నియామకం

సాక్షి,పాడేరు: పట్టణంలోని అయ్యప్పస్వామి టెంపుల్ కాంప్లెక్స్ అభివృద్ధి నూతన కమిటీని గ్రామపెద్దలు సోమవారం ఎంపిక చేశారు. అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షురాలిగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి,అధ్యక్షుడిగా కొట్టగుళ్లి సుబ్బారావు,ప్రధాన కార్యదర్శులుగా అనిల్‌కుమార్, రామునాయుడు, సత్యనారాయణరాజు, గోపి, కార్యదర్శులుగా రాము, సతీష్, కోశాధికారులుగా నాగేశ్వరరావు తదితరులు నియమితులయ్యారు. పిన్నయ్యదొర, త్రినాథ్, త్రిమూర్తులు, సోమరాజు, కొండబాబు,మేకల రమేష్,దామోదుల జగన్, బుజ్జి, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



జి.కొత్తూరు శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

జి.మాడుగుల /ఎటపాక/రాజవొమ్మంగి: కార్తీక మాసం రెండో సోమవారం పురసకరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. గ్రామాల్లో శివనామస్మరణ మార్మోగింది. మహిళలు ఉపవాసాలు ఆచరించి, సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం దీక్ష విరమణ చేశార. సాయంత్రం శివాలయాల్లో దీపారాధన జరిగింది. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జి.మాడుగుల మండలంలోని వంజరి, జి.కొత్తూరు, సంతబయలు, బందవీధి, సుర్మతి, వంతాల, గుడుతూరు, సుర్మతి, తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రంలో పాకలపాటి గురుదేవుల ఆలయాల్లో భక్తులతో కళకళలాడాయి. ఎటపాక మండలంలోని బుట్టాయిగూడెం.గన్నవరం,వెంకటరెడ్డిపేట ,నెల్లిపాక శివాలయాల్లో దీపారాధన జరిగింది. రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి, వాతంగి, వంచంగి, రాజవొమ్మంగి, లాగరాయి గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.



రాజవొమ్మంగి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఇంద్రనగర్‌లో జల్‌జీవన్ పనులు ప్రారంభం

గూడెంకొత్తవీధి: ఇంద్రనగర్‌లో సర్పంచ్ బి.లక్ష్మి సోమవారం జల్‌జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు. సుమారు రూ.7.7 లక్షలతో ఇంటింటికి కొళాయిలు వేస్తున్నారు. నాయకులు వెంకటరావు, గోవింద్, గ్రామపెద్ద రమేష్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్‌లు అందజేత

రాజవొమ్మంగి: మండలంలోని 99 పాఠశాలలకు సమగ్ర శిక్ష అభియాన్ సమకూర్చిన క్రీడా కిట్‌లను ఎంఈవో టి.సూరారెడ్డి సోమవారం హెచ్‌ఎంలకు అందజేశారు. కిట్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, ఆటల్లో రాణించాలని పిలుపునిచ్చారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

పెదబయలు: గురుకుల పాఠశాలలో సోమవారం వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.ఎస్.శంకర్ అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అథారిటీ సభ్యుడు శివప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను వాటిని ప్రతి ఒక్కరూ తెలుకొని, అమలుకు కృషి చేయాలన్నారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం



సంగంవలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

ముంచంగిపుట్టు: మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన అవసరం అని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. పనసపుట్టు పంచాయతీ సంగంవలస గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్తీక వన భోజనాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ కార్తీక వన భోజనాల కార్యక్రమంలో పాల్గోనడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రజాలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. సనాతన ధర్మాలను అందరూ పాటించాలని కోరారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, జగబంధు తదితరులు పాల్గొన్నారు.